# హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- ఉద్యమ పార్టీకి అండగా నిలువాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని రేగొండకు చెందిన 65మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని కన్నారం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువ నేత వొడితెల ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ పార్టీకి అండగా నిలుస్తున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్లు వేయకూడదన్నారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేస్తే తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, సం క్షేమం వందేండ్లకు వెనక్కి వెళ్తుతున్నదన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగమన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి, మెలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, నాయకులు పెండెల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

చిగురుమామిడి, నవంబర్ 19: మండలంలోని ఓగులాపూర్ గ్రామం నుంచి బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని సతీశ్‌కుమార్ తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బోయిన శ్రీనివాస్, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు ఉల్లి శ్రీనివాస్, నాగెల్లి రాజిరెడ్డి ఉన్నారు.

# సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం




చిగురుమామిడి: రేకొండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సోదరి స్వాతి

సైదాపూర్, నవంబర్19: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ న్యాయం జరిగిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంకట సంపత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సతీశ్‌కుమార్‌కు మద్దతుగా సోదరి ప్రచారం

చిగురుమామిడి, నవంబర్ 19: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆయన సోదరి వొడితల స్వాతి అన్నారు. ఆదివారం మండలంలోని రేకొండలో ఎంపీపీ కొత్త వినీత, పెద్ది విజయతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తన అన్న సతీశ్‌కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే, కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎంపీపీ కొత్త వినీతతోపాటు బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, ఆర్‌బీఎస్ గ్రామ కో ఆర్డినేటర్ చాడ వేణుమాధవ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సైదాపూర్: ఎక్లాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి

# ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రాధాన్యం



దుద్దనపల్లిలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు కుమారస్వామి

సైదాపూర్, నవంబర్19: ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు కుమారస్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోలు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్, దుద్దనపల్లి గ్రామాల్లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కులస్తులను కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ముదిరాజ్‌ల సంక్షేమంపై దృష్టి సారించారన్నారు. ముదిరాజ్‌ల ఉపాధిని మెరుగుపరిచేందుకు ఉచితంగా చేపపిల్లలతో పాటు రాయితీపై వాహనాలను అందించింది బీఆర్ఎస్ సర్కారేనని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, కొత్త రాజిరెడ్డి, ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు రేగుల అశోక్, నాయకులు గూళ్ల అశోక్, గూళ్ల అజయ్, తాడవేని కనకయ్య, పెసరు సంపత్, నాయకులు పాల్గొన్నారు.

# ‘పొన్నంకు గౌడ్లను ఓటడిగే అర్హత లేదు’



మాట్లాడుతున్న భీమదేవరపల్లి జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవీందర్‌గౌడ్

సైదాపూర్, నవంబర్19: కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు గౌడ్‌లతో పాటు బీసీలను ఓటడిగే నైతిక అర్హత లేదని భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవీందర్‌గౌడ్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ఎల్కతుర్తి సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం మండలకేంద్రంలో వారు గౌడ జేఏసీ మండల ఇన్‌చార్జి అనగోని వీరన్నగౌడ్ నివాసంలో మండల గౌడ సంఘం నాయకులను కలిశారు. అనంతరం మాట్లాడుతూ, కరీంనగర్ ఎంపీగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ అప్పుడు గీతకార్మికులు, బీసీల కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. కులం పేరు చెప్పుకొని ఓట్లడుగుతున్న ఆయన, కులానికి ఏమీ చేయలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఎంతో మంది గీతకార్మికులు ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మరణించారని, వారి కుటుంబాలను ఎప్పుడైనా పరామర్శించావా? అని నిలదీశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్ని వర్గాలవారికి న్యాయం చేశారన్నారు. ఎంతో మంది గౌడన్నలకు స్థానిక సంస్థలు, పార్టీ పదవుల్లో అవకాశం కల్పించారన్నారు. గౌడన్నలకు అండగా నిలిచిన సతీశ్‌కుమార్‌కే తమ మద్దతు ఉంటుందన్నారు. సర్వాయిపాపన్న గుట్టలను క్వారీలకు ఇవ్వకుండా చూడాలని గీతకార్మికులు, స్థానికులు చేసిన పోరాటాలకు అండగా నిలిచింది సతీశ్‌కుమారే అన్నారు. కార్యక్రమంలో గౌడ జేఏసీ మండల ఇన్‌చార్జి అనగోని వీరన్నగౌడ్, బొమ్మకల్ ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరాసుధీర్‌గౌడ్, గౌడ జేఏసీ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పూదరి రాజేశ్వరి గౌడ్, బీఆర్ఎస్ గౌడ నియోజకవర్గ బాధ్యుడు బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సమ్మయ్యగౌడ్, పైడిపల్లి రవీందర్‌గౌడ్, కొయ్యడ పరశురాములుగౌడ్, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, పూదరి లక్ష్మీనారాయణగౌడ్, తోడేటి రమేశ్‌గౌడ్, బొమ్మగాని అనురాధగౌడ్, అమరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, మల్లేశంగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కరుణాకర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, గంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

- ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ భూక్యా మంగ



మల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ భూక్యా మంగ తదితరులు

అక్కన్నపేట, నవంబర్ 19 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని జడ్పీటీసీ భూక్యా మంగ కోరారు. ఆదివారం మండలంలోని మల్లంపల్లి, మొత్కులపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం మల్లంపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ...కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కేవలం 3 గంటల పాటు ఇస్తుందన్నారు. బీజేపీకి అధికారం ఇస్తే కులాల మధ్య చిచ్చు పెట్టి ఆగం చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదన్నారు. ఎన్నికలప్పుడే వచ్చి పోయే పార్టీలను నమ్మితే మోసపోయి గోసపడుతామన్నారు. 60 ఏండ్లలో ప్రతిపక్ష పార్టీలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసి చూపించిందన్నారు. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలన్నారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విశేష సేవలందించారని కొనియాడారు. నియోజకవర్గానికి పుష్కలంగా నిధులు తీసుకువచ్చారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలంగా మారనున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రం, వేముల శ్రీనివాస్, ఎల్పుగొండ రవీందర్, సంపత్, గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.